

విద్యార్థినులకు సూచనలు చేస్తున్న కార్పొరేటర్ మహేందర్

విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

కూకట్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం విషయంలో విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, శుభ్రత పాటించాలని కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ సూచించారు. మూసాపేటలోని పాఠశాలలో బసవతారకం ఆస్పత్రి ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేందర్ పాఠశాల విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. సర్వైకల్ క్యాన్సర్ పూర్తిగా నివారణ సాధ్యమయ్యే వ్యాధి అని, ముందస్తు పరీక్షలు చేయించుకుంటే ప్రారంభ దశలోనే సరైన మందులతో తర్వాతి దశకు చేరకుండా జాగ్రత్త పడొచ్చన్నారు. బసవతారకం ఆస్పత్రి వైద్యులు రేణుక, డాక్టర్ ప్రేరణ మాట్లాడుతూ క్యాన్సర్ లక్షణాలు, నివారణ పద్ధతులు, టీకాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు రవిగౌడ్, శోభారాజన్, శ్రీకాంత్, కృష్ణయాదవ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన క్రీడాకారిణులతో జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు

సౌత్‌జోన్ బాస్కెట్‌బాల్ పోటీలకు మహిళల జట్టు ఎంపిక

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ మహిళా జట్టు ఎంపిక శుక్రవారం జేఎన్‌టీయూ క్యాంపస్‌లో జరిగింది. క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ పర్యవేక్షించారు. ఎంపికైన 12 మంది క్రీడాకారిణులు డిసెంబర్ 29న బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీలో జరగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో జేఎన్టీయూ తరఫున ఆడనున్నట్లు అధికారులు తెలిపారు. జట్టు ఎంపిక ప్రక్రియలో చీఫ్ సెలెక్టర్‌గా కల్యం అమృతరాజ్ సెలక్షన్ కమిటీ సభ్యుడిగా నవీన్ వ్యవహరించారు. జేఎన్‌టీయూ మహిళల జట్టు సభ్యులకు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ తోట మోహన్‌రావు, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు అభినందనలు తెలిపారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జనసేన నేత ప్రేమ్‌కుమార్, నిర్వాహకులు

జనవరి 2, 3, 4 తేదీల్లో లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్

హైదర్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మూన్‌లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్వహణలో నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా జనవరి 2, 3, 4 తేదీల్లో ఏరోనోవా పేరుతో లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు సుధాకర్, కిరణ్ తెలిపారు. కూకట్‌పల్లి పీఎస్ఆర్ ఎంపైర్ షాపింగ్‌మాల్‌లో శ్రీశ్రీ బ్రాండ్విట్‌హాల్‌లో మూడు రోజులపాటు ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. చేనేత వస్త్రాలు, హస్తకళలు, జువెలరీ, ఫ్యాషన్, ఆర్గానిక్స్, గృహోపకరణాలు, హెల్త్‌కేర్ ప్రొడక్ట్స్ మరెన్నో వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఎక్స్‌పోకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కూకట్‌పల్లి జనసేన ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, పి.పరమేశ్వరరావు, డాక్టర్ సౌజన్య, భగవాన్, డాక్టర్ సుధాకర్, ఏళ్ల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాలకు దేవుడిచ్చిన వరం స్వరం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



ఘంటసాల చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఘంటసాలకు దేవుడిచ్చిన గొప్ప వరం ఆయన స్వరం అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతిని శుక్రవారం కూకట్‌పల్లి ప్రెకాస స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళ పత్రిక ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. తెలుగు నేల ఉన్నంతకాలం ఘంటసాల పాటలు మార్మోగుతూనే ఉంటాయన్నారు. నిజాయతీ కలిగిన పాత్రికేయ శిరోమణి వెంకటేశ్వర్లు అని, ఆయన గాయకుడిగా గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. సినీ నేపథ్య గాయకుడు, సినీ మ్యుజీషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవి వర్మ మాట్లాడుతూ.. ఘంటసాల పాటలు ఎన్నిసార్లు విన్నా తనివితీరదని, ఘంటసాల పాటలు పాడుతూ ఎందరో గాయకులు ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. కళ పత్రిక సంపదాకుడు డాక్టర్ మహ్మద్ రఫీ, మేడ్చల్ ఏసీపీ కడారు వెంకట్‌రెడ్డి, ఏసీపీ వేముల భాస్కర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీసాగర్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో నాకాబందీ

సరైన పత్రాలు లేని 19 వాహనాలు సీజ్

కూకట్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, ఎస్‌హెచ్‌వో నర్సింహరాజు నేతృత్వంలో బాలానగర్‌లో నాకాబందీ నిర్వహించారు. గురువారం రాత్రి బాలానగర్ పీఎస్ పరిధిలోని రంగారెడ్డినగర్, రాజుకాలనీ, దుర్గామాత దేవాలయం ప్రాంతాలలో రాత్రి 9గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించిన నాకాబందీలో వాహనాలను తనిఖీ చేశారు. బాలానగర్ పీఎస్ పరిధిలో ప్రశాంత వాతావరణం ఉండాలన్న సంకల్పంతో సుమారు 60 మంది పోలీసులతో కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలతో పాటు ఇతర వాహనాలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. 90 కార్లు, 39 ఆటోలు, 514 ద్విచక్రవాహనాలను తనిఖీ చేసినట్లు పోలీసులు తెలిపారు. తనిఖీల్లో భాగంగా 79 వాహనాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,04,095 మేర చలాన్లను వసూలు చేశారు. సరైన పత్రాలు లేని 19 వాహనాలను సీజ్ చేశారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

తనిఖీలు నిరంతర ప్రక్రియ..

వాహనాల తనిఖీలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని, ఇది నిరంతర ప్రక్రియ అని బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి అన్నారు. ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

చెత్త సమస్యను పరిష్కరించండి

కూకట్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ పరిధిలో ఉన్న చెత్త డంపింగ్ పాయింట్‌లను వెంటనే తొలగించాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ గంగాధర్‌ను కోరారు. శుక్రవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావుతో కలిసి డీసీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయకనగర్, కల్యాణ్‌నగర్, రాజుకాలనీతో పాటు పలుచోట్ల రోడ్లపై చెత్త వేస్తుండటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెత్త సమస్యకు పరిష్కారం చూపాలని, నివాసాల మధ్య చెత్త నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. డీసీ సానుకూలంగా స్పందించారని, సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. మరో కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ పరిధిలోని వాణి సొసైటీలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.



డీసీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

పుష్ప-2 రీరిలీజ్ టికెట్ల విషయంలో అభిమానుల మధ్య ఘర్షణ

కూకట్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పుష్ప-2 సినిమా రీ రిలీజ్‌లో అభిమానులు కర్రలతో కొట్టుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలానగర్ విమల్ థియేటర్‌లో పుష్ప-2 రీ రిలీజ్ సందర్భంగా టికెట్‌ల విషయంలో ఇరువర్గాలకు చెందిన బన్నీ ఫ్యాన్స్ కర్రలతో కొట్టుకున్నారు. ఈ ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ విషయమై బాలానగర్ పోలీసులను అడగగా.. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎవరిపైనా కేసు నమోదు చేయలేదని చెప్పారు.



బీటీ రోడ్డు శంకుస్థాపనలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తదితరులు

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గోపాల్‌నగర్‌లో రూ.80లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శుక్రవారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.వేల కోట్లతో బీటీ, సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్‌లు, పార్కులు, అండర్‌పాస్‌లు అభివృద్ధి చేసుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల విడుదల అంతంత మాత్రంగానే ఉందన్నారు. పనులను ప్రారంభించడంలోనూ జాప్యం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో డీఈ శంకర్, ఏఈ శ్రీనివాస్, స్థానికులు సూరిబాబు, సైదుబాబు, ధర్మారావు, దొరబాబు, సురేష్ వర్మ, ఏజీ రావు, శిరీష్, కిరణ్ కుమార్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ మోసం చేశాడంటూ యువకుడి ఆత్మహత్యాయత్నం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఓ కానిస్టేబుల్ తనను మోసం చేశాడని ఏపీలోని భీమవరానికి చెందిన ఆనంద్ వరప్రసాద్ గురువారం రాత్రి కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆనంద్ ప్రసాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో ఉంటూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాడు. అతడు వీరేశ్ అనే వ్యక్తి వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇస్తానన్నాడు. అయితే ఉద్యోగం ఇప్పించకపోవడంతో డబ్బులు తిరిగివ్వాలని వీరేశ్ ఒత్తిడి తెస్తున్నాడు. ఢిల్లీ నుంచి హైదరాబాద్ వస్తున్న సమయంలో రైలులో ఓ వ్యక్తి పరిచయమై తాను కానిస్టేబుల్‌నని చెప్పాడు. వీరేశ్ నుంచి ఒత్తిడి పెరగడంతో కానిస్టేబుల్‌ను గురువారం సహాయం అడిగాడు. సచివాలయం దగ్గరకు రమ్మని చెప్పడంతో వెళ్లాడు. అతడిని సదరు కానిస్టేబుల్ కారులో ఎక్కించుకొని పెద్ద అంబర్‌పేట తీసుకెళ్లాడు. కూకట్‌పల్లి బాలాజీనగర్‌లో ఉంటున్న బాధితుడి అక్కకు ఫోన్ చేయించి కానిస్టేబుల్ మాట్లాడాడు. మీ తమ్ముడు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేస్తున్నాడని, జైలుకు పంపిస్తానని బెదిరించాడు. దీంతో ఆమె నుంచి తమ్ముడికి ఫోన్ పే ద్వారా రూ.87వేలు, మరోసారి రూ.47వేలు వేయించుకొని సమీపంలోని ఏటీఎం ద్వారా డ్రా చేసుకొని సదరు కానిస్టేబుల్ వెళ్లిపోయాడు. బాధితుడు కూకట్‌పల్లి పీఎస్‌కు వచ్చి ఫిర్యాదు చేశాడు. అనంతరం విష గుళికలు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా పోలీసులు ఆస్పత్రిలో చేర్పించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి విచారణ నిమిత్తం సైఫాబాద్ పీఎస్‌కు బదిలీ చేసినట్లు కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌వో కేపీ సుబ్బారావు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 31, వంకాయ 23, బెండకాయ 55, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 55, కాకరకాయ 35, బీరకాయ 38, క్యాబేజీ 19, బీన్స్ 50, క్యారెట్ 50, గోబి పువ్వు 30, దొండకాయ 28, చిక్కుడు కాయ 35, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 16, దోసకాయ 20, సొరకాయ 23, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 20-24, పచ్చిబఠాణి 80, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 100, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


బీహెచ్ఈఎల్ పరిశ్రమ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

● బీహెచ్ఈఎల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు రెహమాన్

భెల్‌కాలనీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని బీహెచ్ఈఎల్ ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం అధ్యక్షుడు రెహమాన్ డిమాండ్ చేశారు. కేంద్రం రూపొందించిన నూతన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా శుక్రవారం బీహెచ్ఈఎల్ పరిశ్రమ గేటు ఎదుట కార్మికులు, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మాత్రమే అమలుచేయాలని, కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్‌ల అమలును విరమించుకోవాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా పోరాటం సాగిస్తామని, అన్ని కార్మిక సంఘాలతో కలిసి కేంద్రంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. పెట్టుబడిదారుల ప్రయోజనం కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండారెడ్డి, నాయకులు వలీఉద్దీన్, శ్రీరాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జనసేన నేత ప్రేమ్‌కుమార్, నిర్వాహకులు

జనవరి 2, 3, 4 తేదీల్లో లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్

హైదర్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మూన్‌లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్వహణలో నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా జనవరి 2, 3, 4 తేదీల్లో ఏరోనోవా పేరుతో లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు సుధాకర్, కిరణ్ తెలిపారు. కూకట్‌పల్లి పీఎస్ఆర్ ఎంపైర్ షాపింగ్‌మాల్‌లో శ్రీశ్రీ బ్రాండ్విట్‌హాల్‌లో మూడు రోజులపాటు ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. చేనేత వస్త్రాలు, హస్తకళలు, జువెలరీ, ఫ్యాషన్, ఆర్గానిక్స్, గృహోపకరణాలు, హెల్త్‌కేర్ ప్రొడక్ట్స్ మరెన్నో వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఎక్స్‌పోకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కూకట్‌పల్లి జనసేన ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, పి.పరమేశ్వరరావు, డాక్టర్ సౌజన్య, భగవాన్, డాక్టర్ సుధాకర్, ఏళ్ల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్సులను 20లోపు రెన్యువల్ చేసుకోవాలి

● ఉపకమిషనర్ ప్రశాంతి

గచ్చిబౌలి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్సులను ఈ నెల 20 లోపు రెన్యువల్ చేసుకోవాలని ఉపకమిషనర్ ప్రశాంతి ఓ ప్రకటనలో సూచించారు. 20వ తేదీ తర్వాత 25శాతం అపరాధ రుసుం చెల్లించాల్సి వస్తుందని, ఈ అవకాశం ఫిబ్రవరి 20వరకు ఉంటుందన్నారు. అనంతరం 50శాతం అపరాధ రుసుం పడుతుందని తెలిపారు. లైసెన్సులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సకాలంలో పన్నులు చెల్లించి జీహెచ్ఎంసీకి సహకరించాలన్నారు.

ఘంటసాలకు దేవుడిచ్చిన వరం స్వరం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


ఘంటసాల చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఘంటసాలకు దేవుడిచ్చిన గొప్ప వరం ఆయన స్వరం అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతిని శుక్రవారం కూకట్‌పల్లి ప్రెకాస స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళ పత్రిక ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. తెలుగు నేల ఉన్నంతకాలం ఘంటసాల పాటలు మార్మోగుతూనే ఉంటాయన్నారు. నిజాయతీ కలిగిన పాత్రికేయ శిరోమణి వెంకటేశ్వర్లు అని, ఆయన గాయకుడిగా గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. సినీ నేపథ్య గాయకుడు, సినీ మ్యూజీషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవివర్మ మాట్లాడుతూ.. ఘంటసాల పాటలు ఎన్ని సార్లు విన్నా తనివితీరదని, ఘంటసాల పాటలు పాడుతూ ఎందరో గాయకులు ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. కళ పత్రిక సంపాదకుడు డాక్టర్ మహ్మద్ రఫీ, మేడ్చల్ ఏసీపీ కడారు వెంకట్‌రెడ్డి, ఏసీపీ వేముల భాస్కర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీసాగర్ తదితరులు పాల్గొన్నారు.

కమిటీహాల్ నిర్మించాలని వినతి..

శేరిలింగంపల్లి డివిజన్ ఆదర్శనగర్‌లో కమిటీహాల్ నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన కార్యాలయంలో కలిసివినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని, కమిటీహాల్ నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

గచ్చిబౌలి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రారంభించిందన్నారు. శుక్రవారం నల్లగండ్లలోని కూరగాయల మార్కెట్‌లో ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే, ఉపకమిషనర్ ప్రశాంతితో కలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం పనిచేస్తుందన్నారు. వివిధ జిల్లాల నుంచి నగరానికి ఉపాధి కోసం వస్తున్న నిరుపేదలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అతి తక్కువ ధరకు అందిస్తుందన్నారు. మార్కెట్‌కు వచ్చే వ్యాపారుల సౌకర్యార్థం క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్నామని, ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఈఈ శిరీష, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వీరేశంగౌడ్ పాల్గొన్నారు.


ఇందిరమ్మ క్యాంటీన్‌ను ప్రారంభించిన జడ్సీ హేమంత్ బోర్ఖడే, డీసీ ప్రశాంతి, కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తా..

శేరిలింగంపల్లి గోపీనగర్, నెహ్రూనగర్‌లో శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తిచేస్తామన్నారు.

కానిస్టేబుల్ మోసం చేశాడంటూ యువకుడి ఆత్మహత్యాయత్నం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఓ కానిస్టేబుల్ తనను మోసం చేశాడని ఏపీలోని భీమవరానికి చెందిన ఆనంద్ వరప్రసాద్ గురువారం రాత్రి కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆనంద్ ప్రసాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో ఉంటూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాడు. అతడు వీరేశ్ అనే వ్యక్తి వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇస్తానన్నాడు. అయితే ఉద్యోగం ఇప్పించకపోవడంతో డబ్బులు తిరిగివ్వాలని వీరేశ్ ఒత్తిడి తెస్తున్నాడు. ఢిల్లీ నుంచి హైదరాబాద్ వస్తున్న సమయంలో రైలులో ఓ వ్యక్తి పరిచయమై తాను కానిస్టేబుల్‌నని చెప్పాడు. వీరేశ్ నుంచి ఒత్తిడి పెరగడంతో కానిస్టేబుల్‌ను గురువారం సహాయం అడిగాడు. సచివాలయం దగ్గరకు రమ్మని చెప్పడంతో వెళ్లాడు. అతడిని సదరు కానిస్టేబుల్ కారులో ఎక్కించుకొని పెద్ద అంబర్‌పేట తీసుకెళ్లాడు. కూకట్‌పల్లి బాలాజీనగర్‌లో ఉంటున్న బాధితుడి అక్కకు ఫోన్ చేయించి కానిస్టేబుల్ మాట్లాడాడు. మీ తమ్ముడు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేస్తున్నాడని, జైలుకు పంపిస్తానని బెదిరించాడు. దీంతో ఆమె నుంచి తమ్ముడికి ఫోన్ పే ద్వారా రూ.87వేలు, మరోసారి రూ.47వేలు వేయించుకొని సమీపంలోని ఏటీఎం ద్వారా డ్రా చేసుకొని సదరు కానిస్టేబుల్ వెళ్లిపోయాడు. బాధితుడు కూకట్‌పల్లి పీఎస్‌కు వచ్చి ఫిర్యాదు చేశాడు. అనంతరం విష గుళికలు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా పోలీసులు ఆస్పత్రిలో చేర్పించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి విచారణ నిమిత్తం సైఫాబాద్ పీఎస్‌కు బదిలీ చేసినట్లు కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ కేవీ సుబ్బారావు తెలిపారు.


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణ

బెటాలియన్‌లో ఉచిత వైద్య శిబిరం

గచ్చిబౌలి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ పోలీస్ బెటాలియన్ సిబ్బంది కోసం ప్రతి నెలా నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమాండెంట్ రామకృష్ణ సూచించారు. శుక్రవారం సికింద్రాబాద్ మెడికవర్ ఆస్పత్రి సహకారంతో బెటాలిన్‌లో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంబించిన కమాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ.. వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు ఉచితంగా సేవలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శిబరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులు కొత్త విషయాలపై అవగాహన పెంచుకోవాలి

రాయదుర్గం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఓటమి గెలుపునకు పునాది అని ఆల్ ఇండియా టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి రవి అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన బాలోత్సవ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ షేర్, లింగంపల్లి ఏఈఓ వెంకటయ్య పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 31, వంకాయ 23, బెండకాయ 55, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 55, కాకరకాయ 35, బీరకాయ 38, క్యాబేజీ 19, బీన్స్ 50, క్యారెట్ 50, గోబి పువ్వు 30, దొండకాయ 28, చిక్కుడు కాయ 35, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 16, దోసకాయ 20, సొరకాయ 23, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడి కాయ 40, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 20-24, పచ్చిబఠాణి 80, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 100, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



క్యాలెండర్ ఆవిష్కరణ

కింగ్‌డమ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలెంటర్‌ను ఎమ్మెల్యే వివేకానంద్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిషప్ క్రీస్తురాజు, పాస్టర్స్ సత్యనారాయణ, అమృత కుమార్, జాన్ వాతాడ, ఆంథోని తదితరులు పాల్గొన్నారు.

- పేట్‌బషీరాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి)

ప్రాణం కాపాడిన ట్రాఫిక్ మార్షల్



రహీంకు సీపీఆర్ చేస్తున్న ట్రాఫిక్ మార్షల్ శివకుమార్

గాజులరామారం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కూలీ పని కోసం వచ్చిన ఓ వ్యక్తికి గుండెపోటు రావడంతో ఒక్కసారిగా రోడ్డుపై కుప్పకూలిపోయాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్ సీపీఆర్ చేసి అతడి ప్రాణం కాపాడి ఆస్పత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ మార్షల్‌గా పని చేస్తున్న కట్టిబోయిన శివకుమార్ శుక్రవారం సూరారం ట్రాఫిక్ సిగ్నల్ వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. తనను ఎవరైనా పనికి పిలుస్తారనే ఆశతో అక్కడే నిలబడ్డ సూరారంకు చెందిన రహీం అనే అడ్డా కూలీకి గుండెపోటు రావడంతో ఒక్కసారిగా రోడ్డుపై కుప్పకూలాడు. అక్కడే ఉన్న శివకుమార్ వెంటనే రహీంకు సీపీఆర్ చేసి, మల్లారెడ్డి ఆస్పత్రికి తీసుకెళ్లాడు. డాక్టర్లు అతనిని పరీక్షించి, సకాలంలో స్పందించడం వల్ల ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. గతంలో కూడా సూరారం ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఓ ద్విచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి రోడ్డుపై వెళ్తున్న బస్సు టైర్ల కింద పడబోగా, శివకుమార్ వెంటనే స్పందించి అతడిని లాగి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాడు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అతని ధైర్య సాహసాలకు మెచ్చి. నగదు రివార్డుతో సత్కరించారు. రహీంని కాపాడినందుకు స్థానికులు శివకుమార్‌ను అభినందించారు.



బహుమతులు అందుకున్న విద్యార్థులతో సోనియా సమ, ఉపాధ్యాయులు

అందమైన చేతిరాతతో ఆత్మవిశ్వాసం పెంపు

షాపూర్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అందమైన చేతిరాతతో ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని టీజీఎస్ ట్రాన్స్‌కో పర్సనల్ ఆఫీసర్ సోనియా సమ అన్నారు. సూరారం జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం ఉచిత చేతిరాత శిబిరం ముగింపు కార్యక్రమం, బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సోనియా మాట్లాడుతూ, పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు అధిక మార్కులు సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. వారం రోజుల పాటు చేతిరాత శిక్షణ శిబిరం నిర్వహించిన జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ వ్యవస్థాపకుడు వంపు మల్లయ్యను ప్రసంసించారు. చక్కని ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం ప్రతిమ అభినందించారు. ఉపాధ్యాయులు నరసింహ, బేబీ, సమత పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో పనులు చేపట్టాలి

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రజలను సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులు చేపట్టాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్‌కు రూ.10 కోట్లు, గాజులరామారం సర్కిల్‌కు రూ.3.50 కోట్లు మంజూరైన నేపథ్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి ఆయన జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి తదితర అధికారులతో సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జంట సర్కిళ్లలో సీసీ రోడ్లు, శ్మశాన వాటికలు, పార్కుల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మంజూరైన నిధులను సక్రమంగా ఉపయోగించుకోవాలని, ప్రతి పనిలో ప్రజలను భాగస్వాములను చేసి నాణ్యతతో పనులు జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, ఈఈలు, డీఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

'డబుల్ ఇళ్ల'కు పూర్తిస్థాయిలో నీటిని సరఫరా చేయాలి

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



వాటర్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న జలమండలి అధికారులు, శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, డిసెంబర్ 5(ఆంధ్రజ్యోతి): డీ పోచంపల్లిలోని డబుల్ బెడ్రూమ్స్ కాలనీవాసులకు పూర్తి స్థాయిలో తాగునీటిని సరఫరా చేయాలని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను కోరారు. 'ట్యాంక్ నిర్మించారు...నల్లా కనెక్షన్ మరిచారు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. హెచ్ఎండీఏ మేనేజర్ ప్రసాద్ బాబు, సూపర్‌వైజర్ క్రాంతితో పాటు బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి డీ పోచంపల్లిలోని డబుల్ బెడ్రూమ్స్ సముదాయంలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. కాలనీ వాసులకు నీరు సరిగా సరఫరా కాకపోవడంతో పాటు కాలనీలోని ఇతర సమస్యలను అసోసియేషన్ సభ్యులు, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కొద్ది రోజులుగా ట్యాంక్ నుంచి నీరు సరఫరా కాకపోవడంతో ట్యాంకర్ల ద్వారా రెండు రోజులకోసారి పంపిస్తున్న నీరు తమకు సరిపోవడంలేదని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కాలనీవాసులకు పూర్తిస్థాయిలో నీరు సరఫరా చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను కోరారు. అవసరాన్ని బట్టి ట్యాంకర్ల ద్వారా నీటిని పంపిస్తున్నామని, ఇంకా ఎక్కువ పంపించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. జలమండలి అధికారులు, కాలనీ వాసులున్నారు.



స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న అయ్యప్ప భక్తులు

ఘనంగా అయ్యప్ప పడిపూజ

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్‌లో అయ్యప్ప పడిపూజ ఘనంగా జరిగింది. నార్సింగ్ నర్సింగ్‌రావు భజన మండలి బృందం ఆలపించిన అయ్యప్ప భక్తి పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. కేరళ వాయిద్యాలు, చిన్నారుల కోలాటాల నడుమ గురువారం రాత్రి అయ్యప్ప స్వామి ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపునకు అయ్యప్ప స్వాములు, భక్తులు, చుట్టు పక్కల కాలనీల్లోని మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

నేడు రాజ్యాంగ పరిరక్షణ సదస్సు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఆదర్శనగర్ ఆడిటోరియంలో శనివారం రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహిస్తామని నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బి.అమర్‌బాబు తెలిపారు. ఈ సదస్సుకు కుత్బుల్లాపూర్‌లోని ప్రజాసంఘాలు సభ్యులు, ప్రజలు హాజరై అంబేడ్కర్‌కు నివాళులర్పించి సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బీటెక్ విద్యార్థి మృతి

పేట్ బషీరాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీటెక్ విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పేట్ బషీరాబాద్ పోలీసుల కథనం ప్రకారం... బహదూర్‌పల్లి గ్రామానికి చెందిన జి.రాజు కుమారుడు హేమంత్ గోకమ్(21) కండ్లకోయలోని సీఎంఆర్ కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం సాయంత్రం అక్కడ మాధవితో కలిసి స్కూటీపై బహదూర్‌పల్లి నుంచి కొంపల్లికి వస్తుండగా మార్గం మధ్యలో ఫారెస్ట్ అకాడమీ మూల మలుపు వద్ద వెనుక నుంచి వచ్చిన తార్ వాహనం ఢీకొట్టింది. దీంతో స్కూటీపై నుంచి ఇద్దరూ కిందపడి పోయారు. మాధవి స్వల్ప గాయాలతో బయటపడగా హేమంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బహదూర్‌పల్లిలోని హెచ్‌వీఎస్ ఆస్పత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం హేమంత్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాధవి

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: బీజేపీ

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, గద్దెనెక్కి రెండేళ్లైనా వాటిని అమలు చేయడం లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లు మాధవి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ బీజేపీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7న ఇందిరాపార్కు కేంద్రంగా నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్న సంకల్పంతో శుక్రవారం కొంపల్లి సర్కిల్ పరిధిలోని ఏఎం గార్డెన్‌లో అసెంబ్లీ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాధవి, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. పార్టీ తీసుకొన్న నిర్ణయానికి అందరం కట్టుబడి పని చేయాలన్నారు. కార్యక్రమంలో కొంపల్లి సర్కిల్ బీజేపీ అధ్యక్షుడు సతీష్ సాగర్, నాయకులు దివాకర్, రాజిరెడ్డి, బక్కా శంకర్‌రెడ్డి, విఙ్ఞేశ్వర్‌చారి, జనార్ధన్‌రెడ్డి, భరత్ సింహారెడ్డి, అర్కల సుధ, పత్తి రఘుపతి, సుమన్‌రావ్, అశోక్, గరిగే శేఖర్, భానుచందర్, నరసింహ, చక్రధర్ పాల్గొన్నారు.

ఫేర్‌వెల్ డే



వేడుకల్లో మాట్లాడుతున్న మన్నె రాజు

రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఎస్ఆర్ఐ కళాశాల ఫేర్‌వెల్ డే వేడుకలు శుక్రవారం సందడిగా సాగాయి. మేడ్చల్ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు, జగద్గిరిగుట్ట వెంకటేశ్వరస్వామి ఆలయం మాజీ చైర్మన్ వేణుయాదవ్, బీఆర్ఎస్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. -(పేట్‌బషీరాబాద్-ఆంధ్రజ్యోతి)



రోడ్డుపై ఏర్పడిన గుంత

అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు ప్రాణసంకటం!

గాజులరామారం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రోడ్డు గుంతలను పూడ్చడంలో అధికారులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం వాహనదారులకు ప్రాణసంకటంగా మారుతోంది. గాజులరామారం డివిజన్ సంస్కృతి ఎన్‌క్లేవ్ ఎదురుగా ఉన్న రోడ్డుపై గుంత ఏర్పడటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. భారీ వాహనాల వెనుకే వెళ్లే ద్విచక్ర వాహనదారులకు ఈ గుంత కనిపించకపోవడంతో సడన్ బ్రేక్ వేసి జారి పడుతున్నారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే సంస్కృతి ఎన్‌క్లేవ్ ఎదురుగా ఉన్న రోడ్డుపై గుంతను పూడ్చించాలని వాహనదారులు కోరుతున్నారు.